
కథ

# తమాషా




ఉదయకిరణాలు తేజోవంతంగా వున్నాయి. మనిషి మనసులోకి ఆశలు ప్రవేశించినంత తొందరగా అవకాశాలు ప్రవేశించవన్నట్లు ఆ కిరణాలు తలుపులు మూసివున్న ఆ యింటిలోకి వెళ్ళటానికి వ్యర్ధ ప్రయత్నం చేస్తున్నాయి.

''మాధవీ, అన్నయ్య నిద్రలేచాడేమో చూడు'' అంది మహాలక్ష్మి కాఫీ తాగుతూ.

''లేదమ్మా అన్నయ్య వచ్చేసరికి రాత్రి చాలా లేటయింది. తొందరగా లేపవద్దని చెప్పి పడుకున్నాడు''

''అవును మరి దొరగారు రోడ్లు కొలిచి కొలిచి అలిసిపోయి పడుకున్నారు. నిద్రపోనీ'' అన్నాడు శ్రీనివాసరావు.

భర్త మాటలకు ఏదైనా అనాలన్పించినా మాట్లాడలేదు మహాలక్ష్మి. అతనికి కోపం ఎక్కువ. ఇలాంటి మాటలకు జవాబు చెప్పకుండా వుండటం పెళ్ళైన ఈ ముప్పై సంవత్సరాలలో అలవాటు చేసుకుంది. ఒకటి రెండు నిముషాలు తన ఏకాగ్రతకి భంగం కలిగినా మాధవి మళ్ళీ మామూలుగా చదువుకోసాగింది. ఇవేమీ తెలియని కుమార్ తన కలల ప్రపంచంలో తనున్నాడు. కొత్తగా వచ్చిన హీరోయిన్ తను డ్యూయెట్ పాడుతున్నారు. ఆ సినిమా సూపర్‌హిట్ అయిపోయింది. ప్రజలందరూ తనకి బ్రహ్మరథం పడుతున్నారు. తనలాంటి నటుడు పుట్టడం దేశానికే గర్వకారణం అన్నారు. సినిమాల మీద సినిమాలు. అన్నీ సూపర్‌హిట్ అవుతున్నాయి.

ఇంతలో తలుపు తట్టిన చప్పుడైంది. శ్రీనివాసరావు తలుపు తీసాడు. పాలుపోసే యాదయ్య ''నమస్కారమండీ'' అన్నాడు.

''ఏమిటి యాదయ్యా మూడురోజులబట్టి పాలు పంపించడం లేదు. పాకెట్ పాలు తెచ్చుకుం

**ఈరంకి ప్రమీలారాణి**

టున్నాం'' అంది మహాలక్ష్మి.

''ఏం చెయ్యమంటారమ్మా. అలాగైనా మీ అబ్బాయిగారు వస్తారేమో నా బాకీ సంగతి అడుగుదామనుకున్నాను''

''బాకీయా..పాలు పోసే డబ్బు ఏ నెలకానెల యిచ్చేస్తున్నాంగా''

''పాలడబ్బు కాదమ్మా..నా దగ్గర తీసుకున్న పదివేలు''

''పదివేలా? ఎవరు తీసుకున్నారు'' శ్రీనివాసరావుకి కోపం వచ్చేస్తోంది. ''భాస్కరా?''

''కాదండీ మీ చిన్నబ్బాయి కుమార్''

''వాడు అప్పు తీసుకున్నట్టు నీకు తెలుసా?'' శ్రీనివాసరావు భార్య నడిగాడు.

''లేదండీ నాకు తెలియదు''

''మాకు తెలియకుండా ఎందుకిచ్చావ్ యాదయ్యా?''

''మీకు తెలుసనుకున్నానండి. అయినా ఆయన నన్ను, తోచనిచ్చాడా ప్రాణం మీదకొచ్చింది పది వేలివ్వమని ఒకటే గొడవ. అందుకే యివ్వాల్సి వచ్చింది. ఇప్పుడు మా అమ్మాయికి పెళ్ళి కుదిరింది. నిశ్చితార్థానికే నేనిప్పుడు డబ్బులు అడిగేది''

శ్రీనివాసవుకి ఏం చెప్పాలో అర్థం కావడం

లేదు. ఈ అప్పు తనకేం సంబంధం లేదని చెప్పేయ్యొచ్చు. కానీ పోయేది తన పరువే. యాదయ్య మంచివాడు కాబట్టే యింటికొచ్చి మర్యాదగా అడుగుతున్నాడు.

''సరే యాదయ్యా..నేను ఏదో ఒక ఏర్పాటు చేస్తాను''

''అలాగే సార్..ఒకటి రెండు రోజుల్లో యిచ్చేయండి సార్''

యాదయ్య వెళ్ళిపోయాడు. అతని వెనుక తలుపు వేసేసాడు శ్రీనివాసరావు. అతని కోపం అంతా భార్యమీదకి మళ్ళింది.

''చూశావా? నీ కొడుకు చేసే నిర్వాకం. రూపాయి సంపాదన లేదు గానీ పదివేలు అప్పుచేసాడు అప్పు..పైగా మనకి తెలియకుండా..ఇంట్లో ఎక్కువసేపు వుండేది నువ్వు..వాడు ఎక్కడికి వెడుతున్నాడు ఏం చేస్తున్నాడు? ఏం గమనించవా నువ్వు''

''నాకెలా తెలుస్తుందండీ.. ఈరోజుల్లో ఆడపిల్లలే ఎక్కువ టైము యింట్లో వుండటం లేదు. వాడు బయటికెళ్లి ఏం చేస్తున్నాడో నాకేం తెలుస్తుంది?''

''చాల్లే మాటకి మాట జవాబు చెబుతావ్..నెమ్మదిగా ఏమీ తెలియనట్టు వుండేవాళ్ళని అస్సలు నమ్మకూడదు. ఛ.. ఇంత బ్రతుకు బ్రతికి యింటివెనకాల చచ్చినట్టు ఒక పాలవాడి దగ్గర పదివేలు అప్పు...అందరికీ అప్పులిచ్చే ఉద్యోగంలో నేను వుంటే..అప్పుతీసుకునే పనులు వీడు చేస్తున్నాడు. ఆ మొద్దుమొహాన్ని తొందరగా నిద్ర లేవమను..ఎందుకు చేసాడో ఏమిటో కనుక్కో''

శ్రీనివాసరావు బ్యాంక్‌కు బయలుదేరుతున్నాడు. ''ఇదిగో నాన్నా లంచ్''

''ఆ...యిదొక్కటే తక్కువైంది. వీడు చేస్తున్న పనులకి కడుపు నిండిపోతోంది'' అతను విసురుగా టిఫిన్‌బాక్స్ తీసుకు వెళ్ళిపోయాడు.

''అన్నయ్యేదో చేస్తే నీమీద అరుస్తారేమిటమ్మా నాన్నగారు..''

''ఏం చేస్తాం..భర్తకి కోపం వస్తే ఆ కోపం చూపించడానికి భార్య అనే పదార్థం వుంటుంది. భార్యలు ఎవరిమీద చూపిస్తారు కోపం. మాధవీ అన్నయ్య ఆ అప్పు ఎందుకు చేసాడో నీకు తెలుసా?''

''తెలీదమ్మా బహుశా ఏ ఫ్రెండ్‌కైనా యిచ్చాడేమో!''

''బాగుంది వీడికో దారి లేదుగానీ ఉపకారాలొకటి..సరేలే యివన్నీ ఆలోచించకు..ఇదిగో నీ లంచ్ బాక్స్''

''కాలేజీకి వెళ్ళొస్తానమ్మా'' మాధవి వెళ్ళిపోయింది.

మహాలక్ష్మికి ఏ పని చెయ్యాలన్పించలేదు. పది గంటలు దాటుతుండగా నిద్రలేచాడు కుమార్.

''ఏంటమ్మా యిల్లంతా ప్రశాంతంగా వుంది. నాన్నగారు, మాధవి వెళ్ళిపోయారా?''

''ఆ..వెళ్ళారు. తుపాను వచ్చేముందే కాదు వెళ్ళిపోయాక కూడా ప్రశాంతంగానే వుంటుంది''

''తుపాను? తుపానేంటమ్మా?''

''చెబుతాలే..నువ్వు మొహం కడుక్కురా..కాఫీ యిస్తాను''

''యాదయ్య దగ్గర అప్పు చేశావా?''

తాగుతున్న కాఫీ చేదుగా వుంది కుమార్‌కి.

''మీకెలా తెలుసమ్మా''

''అంటే నీ ప్రశ్నకి అర్థం అప్పులేదనా? లేక మాకు ఎలా తెలిసిందనా?''

''అది కాదమ్మా యాదయ్య ఎవరికీ చెప్పనన్నాడు. కొన్ని రోజుల్లో ఆ అప్పు నేనే తీర్చేయాలనుకున్నాను''

''సంపాదన లేని నువ్వు అప్పు ఎలా తీరుస్తావ్? నువ్వు తీర్చేవరకూ వాళ్ళ అవసరాలు ఆగుతాయా? పాలవాడి దగ్గర అప్పు చేయటమేమిటని మీ నాన్నగారికి కోపం''

''అమ్మా''

''అవును..నువ్వు నిద్రలేవకముందు వచ్చిన తుపాను అదే.. కుమార్ నిజం చెప్పు ఎందుకురా అంత డబ్బు నీకు? ఏం

## మంచమ్మాయి పార్వతి

ఇండో జర్మన్ భామ పార్వతీ మెల్టన్‌కి బోల్డంత సిన్సియారిటీ వుందని ఇటీవల నిరూపించుకుంది. ఆమె నటిస్తున్న తాజా చిత్రం 'బుద్ధ' సినిమాకిగాను ఓరోజు కొంత మంది ఆర్టిస్టుల కాంబినేషన్ గురించి ఆమె దాదాపు **24** గంటలు ఏకధాటిగా షూటింగులో పాల్గొని యూనిట్ వాళ్లందర్నీ ఆకట్టుకుందిట. వర్క్ పట్ల పార్వతి సిన్సియారిటీ ఇలాగే వుంటే అవకాశాలు ఆమెని వెతుక్కుంటూ రావా మరి!



చేసావ్?''

''ఒక కొత్త నిర్మాత సినిమా తీస్తానంటే యిచ్చా నమ్మా''

మహాలక్ష్మి నిర్ఘాంతపోయింది. ఆ డబ్బుతో ఏ చెడు అలవాట్లు చేసుకున్నాడో అని భయపడింది. కొంతలో కొంత నయం.

''ఎంత వెర్రివాడివి కుమార్..పదివేలు పెట్టుబడి పెట్టలేనివాడు వాడేం నిర్మాతరా?''

''అలా అనకమ్మా మా సిన్మా ప్రపంచంలో నలుగురూ నాలుగు చేతులు వేస్తేనే ఏ పనైనా అయ్యేది. అతను మంచి టేస్టున్న నిర్మాత. అందరం సహాయం చేస్తే బాగుంటుందని''

''అందుకని నీది కాని డబ్బుని నువ్వెలా యిచ్చావ్. అయినా ఏమిటీ సినిమా పిచ్చి..హాయిగా ఏ ఉద్యోగమో చూసుకో''

''డిగ్రీ అయినా లేని నాకెవరిస్తారమ్మా ఉద్యోగం''

''అయితే చదువు పూర్తి చేయి. నీకేం వయసు దాటిపోయిందని''

''అబ్బ యిప్పుడవన్నీ నావల్ల కాదమ్మా. అయినా పిల్లలు బాగా చదువుకోవాలనే కోరికను అన్నయ్య తీర్చాడు. మాధవి తీర్చబోతోంది. నేను కళాకారుడినై మీకు పేరు తెస్తాను''

అతను ఖాళీ గ్లాసు కింద పెట్టి స్నానానికి వెళ్ళాడు. మహాలక్ష్మి నిట్టూర్చింది.

''కుమార్ బయటికి వెడుతున్నావా? భోజనం చేసి వెళ్ళు'' అంది మహాలక్ష్మి తయారై తలదువ్వుకుంటున్న కుమార్‌తో.

''తొందరగానే వచ్చేస్తాను''

''అలాగే అంటావ్..నిన్న రాత్రి కూడా యింట్లో భోజనం చెయ్యలేదు. అక్కడా యిక్కడా తింటే ఆరోగ్యం పాడవుతుంది''

కుమార్ మాట్లాడకుండా భోజనానికి కూర్చున్నాడు.

''ఇదిగో ఈ డబ్బు వుంచు'' మహాలక్ష్మి వంద నోటు యిచ్చింది కుమార్‌కి.

''వద్దమ్మా..నన్నింకా నమ్ముతున్నావా?''

''బయటకు వెడుతున్నావ్..ఏ ఖర్చైనా వుంటుంది''

తల్లి దగ్గర డబ్బు తీసుకుందుకు అతనికి సిగ్గుగా బాధగా వుంది.

''అమ్మా..నిన్ను బాధ పెడుతున్నాను కదూ!''

''నేను బాధ పడ్డా పర్వాలేదు. కనీసం నువ్వైనా సుఖపడితే..తొందరగా యింటికి వచ్చేయ్ కుమార్..అప్పు తీర్చే మార్గం ఆలోచించు''

అన్నిటికీ తలవూపి బయలుదేరాడు కుమార్.

★ ★ ★

''నమస్కారమండీ'' రెండు చేతులు జోడించాడు కుమార్.

అప్పుడుగాని అతన్ని పరిశీలనగా చూడలేదు దర్శకుడు.

''ఓ...నువ్వా కుమార్ బాగున్నావా?'' ఆ దర్శకుడే మొదటిసారి కుమార్‌ను హీరోగా పరిచేయం చేసింది.

''ఒరేయ్..ఎవర్రా అది..ఆ డ్యాన్సర్స్‌ను రమ్మనండి..ఆ స్టార్ట్''

ఆ దర్శకుడి 'నటన' ఆశ్చర్యంగా వుంది కుమార్‌కి. అతనంత బిజీగా వుండాల్సిన అవసరం లేదు. కేవలం తనను తప్పించుకునేందుకే ఎవరితో ఒకరితో ఏదో ఒకటి మాట్లాడుతున్నాడు. మొత్తా

## పాపం ఆయేషా!

**ఆయేషా టకియా హీరోయిన్‌గా నటిస్తున్న హిందీ సినిమా 'క్యా లవ్ స్టోరీ హై'లో కరీనాకపూర్ ఓ ఐటమ్ సాంగ్‌లో డాన్స్ చేసిందిట. ఈ పాట ఆల్రెడీ జనం నోట బాగా నానడం కాకుండా తెరపై కూడా జనాలకు నచ్చేలా చిత్రీకరణ జరిగివుందిట. దాంతో సినిమా మొత్తం నటించిన నటించిన తనకన్నా కరీనాకే ఎక్కువ మార్కులు లభిస్తాయని ఆయేషా బోల్డు వర్రీ కావడం ఆమె సన్నిహితుల ద్వారా జోరుగా పాపులర్ అవుతోంది. పాపం ఆయేషా!**

కాదంటారా సార్..ఈ సినిమాలో హీరో అన్న వేషం ఖాళీ వుందని తెల్సింది''

''అరరే...ఆ పాత్రకి నిన్ననే నిర్మాతగారి అన్నగారి అబ్బాయిని తీసుకున్నాం. ఇప్పుడు కాదంటే బాగుండదు''

''ఏమయ్యా అసిస్టెంటు ఏడి..హీరోయిన్ని రమ్మనవయ్యా'' ఇంక ఆయన తన మాట విన్పించుకోడని అర్థమైంది కుమార్‌కి.

''వస్తాను సార్..మళ్ళీ కలుస్తాను''

''ఓ తప్పకుండా''

దర్శకుడి ఆఖరి మాటకి నవ్వొచ్చింది కుమార్‌కి. మొత్తం సంభాషణలో మళ్ళీ కలవడానికి మాత్రమే అతడు తప్పకుండా అనే మాట ఉపయోగించింది.

మళ్ళీ కలిసినా ఈ సంభాషణ యిలాగే జరుగుతుంది. అతను వెడుతూ వెడుతూ ఒరగా హీరో హీరోయిన్లని చూశాడు. సరిగ్గా మీసాలైనా రాని హీరో...వెండితెరపై ఉజ్వల భవిష్యత్తంతా నాదే అన్న ఆశ కన్పిస్తోంది. అతనికి ప్రేమను ఎలా ప్రదర్శించాలో చెబుతున్నాడు దర్శకుడు. హీరోయిన్ కూడా చిన్నదే. ఆమె చెప్పే తెలుగు సంభాషణలు హిందీ మాట్లాడినట్టే వున్నాయి. తను కూడా ఏడాది క్రితం



నికి ఆ దర్శకుడికి ఖాళీ దొరికి కుమార్‌తో మాట్లాడిన సంభాషణ యిది.

''సార్..నాకొక అవకాశం యివ్వాలి''

''అలాగే..చూద్దాం''

''అది కాదు సార్..నా మొదటి సినిమా దర్శకుడు మీరే..మీరు మరొక అవకాశం యిస్తే..''

''నిజమే..కానీ చూశావ్‌గా యిప్పుడందరూ కొత్త హీరోలు కావాలంటున్నారు''

''నేను మాత్రం పాతవాడినా సార్..పది..పన్నెండు సినిమాలు మాత్రమే నటించాను. ఏదో మీరు సహాయం చేస్తే మన కాంబినేషన్‌లో మళ్ళీ మరో హిట్ తెద్దామని..''

''అలాగే చూద్దాం...కొత్త నిర్మాతలందరూ కొత్తవాళ్ళే కావాలంటున్నారు''

''కానీ వాళ్ళు మీ మాట

వరకు 'అటే' వున్నాడు. ఇప్పుడు 'యిలా' తిరగవలసి వస్తోంది.

''బాగున్నారా సార్..స్టూడియో బయటికి వచ్చేసరికి టీ తీసుకువెడుతూ ఎదురయ్యాడు రాము.

''బాగున్నానురా..బడి మానేసి టీలు అమ్ముతున్నావా?''

''ఈ రెండు రోజులే సార్. మా నాన్నకి బాగా జ్వరంగా వుంది. అమ్మకి సాయంగా నేను వచ్చాను. ఏం సార్ స్టూడియోకి వచ్చారు. ఈ సినిమాలో యాక్ట్ చేస్తున్నారా?''

''లేదురా''

''అదేంటి సార్..మీరయితే బాగుండేదని నేను అనుకున్నాను..ఈ హీరోకి డాన్స్ రావడం లేదు సార్''

''రాకపోతే నేర్చుకుంటాడులే..సరే..బాగా చదువుకో..వస్తాను''

''టీ తాగండి సార్''

''వద్దురా'' కుమార్ నడుచుకుంటూ బయలుదేరాడు. స్టూడియోకి ఎదురుగా వున్న మేడ మీదే తను పది వేలు యిచ్చిన నిర్మాత ఆఫీసు. అటు బయలుదేరాడు.

''సార్..సార్ అటెక్కడికి?''

రాము వెనకాలే వచ్చాడు.

''ఇక్కడ ఒక సినిమా ఆఫీసు వుండాలి''

''అదెప్పుడో మూసేసారు సార్..ఆయన రాత్రికి రాత్రే హడావుడిగా వెళ్ళిపోయాడని మా అమ్మ చెప్పింది''

కుమార్‌కి మనసులో గుచ్చుకున్నట్లైంది. ఒకటి రెండూ కాదు పది వేలు.. పదివేలు.. అదీ తన డబ్బు కాదు.. అప్పు చేశాడు.

''నిజంగా నీకు తెలుసా''

''తెలుసు సార్..నమ్మకం లేకపోతే అడిగి చూడండి''

కుమార్ ఎప్పటిలాగే ఆశ చావక వెళ్ళి ఆ యింటి వాళ్ళని అడిగాడు. ఆవిడ అద్దె యివ్వకుండా పారిపోయిన నిర్మాతని ఏమీ చెయ్యలేక కుమార్‌ని పట్టుకుంది. ఆమెను వదిలించుకునేసరికి నీరసం వచ్చింది కుమార్‌కి. అతనికి దాహంగా వుంది. ఒక కూల్‌డ్రింక్ తాగితే బాగుండును. కానీ...అందుకు పది రూపాయలు ఖర్చు. తను ఎంత పొదుపుగా వున్నా యిల్లు దాటి బయటికి వస్తే చాలు డబ్బు ఖర్చు అయిపోతోంది. అప్పటికి జనం గుర్తుపడితే పట్టారులే అని బస్సులోనే తిరుగుతు

యిస్తోంది. కుమార్‌లో పశ్చాత్తాపం కలగడం మొదలుపెట్టింది.

''గురూ..గురూ..ఓ కుమార్..'' ఎవరో పిలుస్తూండడంతో వెనక్కి తిరిగి చూశాడు.

వాసు..

తనతోపాటు ఒకటి రెండు సినిమాల్లో నటించాడు.

''ఎక్కడి నుంచి వాసు...బాగున్నావా''

''బాగున్నాను..స్టూడియో నుంచే వస్తున్నాను''

''నువ్వెక్కడి నుంచి..ఏదైనా వేషం?'' అడిగాడు వాసు.

''ఆ...అదేం లేదు''

## గడసరి ప్రియమణి

**దాదాపు మూడునాలుగేళ్ల క్రితం 'ఎవరే అతగాడు' సినిమాతో తెరకి పరిచయం అయిన ప్రియమణి ఆ సినిమా పరాజయం వల్ల అడ్రస్ లేకుండా పోయింది. అయితే పట్టు వదలని 'విక్రమార్కిణి'లా తన ప్రయత్నాలు చేస్తూనే వుంది. 'పెళ్లయిన కొత్తలో' సినిమాతో తాజాగా ఆమె అరంగేట్రం ఆమెకి ఎంతగానో కలిసొచ్చింది. వరసగా చాన్సులతో బిజీ బిజీ అయిపోయింది. ఇంతలో ఎంత మార్పు అని ముక్కున వేలేసుకున్న వాళ్లందరికీ ఒకటే జవాబు- తొలి ఫ్లాప్ తర్వాత ఆమె ఇంతకాలం సినిమా పరిశ్రమ నాడి తెలుసుకోవడంలో బాగానే సక్సెస్ అయింది అని. జగపతి బాబు ఆమెను రికమెండ్ చేస్తున్నాడని, ఫలానా ఆసామీతో ఆమె షికార్లు కొడుతోందని లాంటి పబ్లిసిటీ వార్తలు జోరుగా ప్రచారంలోకి రావడం ఇందులో భాగమే అంటున్నారు సినీజనాలు.**



న్నాడు. తల్లి 100 రూపాయలు యివ్వడం గుర్తుకొచ్చింది. ఆవిడ ముగ్గురు పిల్లల్ని ఎప్పుడు కొట్టిన గుర్తులేదు. స్నేహితురాలిలా సలహాలిచ్చేది. అన్నయ్య భాస్కర్‌ని ఇంజనీరుని, తనని డాక్టర్‌ని చెయ్యాలని ఆవిడ కోరిక. భాస్కర్ ఇంజనీరు అయ్యాడు కానీ తను యాక్టర్ అయ్యాడు. మాధవి మెడిసిన్‌లో చేరింది. భాస్కర్ పెళ్ళికాగానే వేరే ఫ్లాట్ తీసుకుని వుంటున్నాడు. మాధవి చదువుకే బాగా ఖర్చు అవుతోంది. అలాంటిది తల్లి తన ఖర్చులు తగ్గించుకుని తనకి డబ్బు

ఇద్దరూ నడక సాగించారు.

''నేను మా వూరు వెళ్ళిపోదామనుకుంటున్నాను గురూ!'' అన్నాడు వాసు.

''అదేమిటి..ఇక్కడి వేషాలు''

''ఆ..పోనిద్దూ ఆర్నెల్లకోసారి వచ్చే వేషాలతో ఎలా బ్రతకాలి. నేను లేకపోతే సినీ పరిశ్రమకి ఏమైనా లోటొచ్చిందా?''

''మరి..మీ వూరు వెడితే అందరూ వింతగా చూడరా..పెద్ద మొనగాడిలా సిన్మాల్లో వేషాలంటూ వెళ్ళావ్ తిరిగి వచ్చేసావని''

''చూస్తారు. కానీ ఆ చూపులు, అవమానాలు మన ఆకలిని తీర్చవు. ఒక విధంగా నువ్వు అదృష్టవంతుడివి నీకు పెళ్ళి కాలేదు. మా ఆవిడ మంచిది కాబట్టి యింతవరకూ నేను సినిమాల్లో నటించినా నటించకపోయినా ఏమీ అనడం లేదు. ఆవిడకి సహనం చచ్చిపోయి తిట్టడం మొదలుపెట్టిందనుకో..నా మీద ఈమాత్రం గౌరవం కూడా వుండదు''

''మరి మీవూళ్ళో జీవనోపాధి..''

''కొద్దిగా పొలం వుంది. ట్రాక్టర్ నడపడం వచ్చు. ఏదో ఒకటి చేస్తాను. అన్నీ కుదిరితే రేపే వెళ్ళిపోదామనుకుంటున్నాను. మళ్ళీ కలుస్తానో

లేదో''

వాసు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. కుమార్ కూడా తన కన్నీళ్ళను దాచుకో లేదు.


వాసు వెళ్ళిపోతున్నందుకో తన ఆశలు కూడా అలా నిరాశలు అవుతు న్నందుకో..

''ఆ... కుమార్.. మన దగ్గర డబ్బు తీసుకున్నాడే ఆ నిర్మాత..''

''అవును. వాడు రాత్రికి రాత్రే పారి పోయాడుట తెలుసా?''

''అవును. నావి నాలుగు వేలు మా నాన్న యింటి మీద అప్పు చేసి తెచ్చాడు. వూరు వెళ్ళగానే కూలిపని చేసైనా ఆ బాకీ తీర్చాలి. వస్తాను కుమార్. రేపు నువ్వు పెద్ద హీరో అయితే ఈ చిన్న స్నేహితుడిని గుర్తుపెట్టు కుంటావుగా''

''అంతటి దశ నాకు పడితే నిన్ను ఆ వూళ్ళోనే వుండనివ్వను వాసు'' వాసు వెళ్ళిపోయాడు. ఒంటరిగా నడుస్తూంటే అతనికి తన మొదటి సినిమా ప్రవేశం గుర్తుకు వచ్చింది. అవి కుమార్ డిగ్రీ సెకండియర్ చదువుతున్న రోజులు. కాలేజీలో షూటింగ్ జరుగుతుందని తెలిసి తామం దరూ కాలేజీ విడిచి పెట్టినా యింటికి పోకుండా అక్కడే కాచుకుని కూర్చున్నారు. ఆ సినిమాలో హీరో కాలేజీ విద్యార్థి కాబట్టి విద్యార్థులు కొందరు హీరో స్నేహితులుగా నటించవలసి వచ్చింది. అందులో కాస్త అందంగా, ఉత్సాహంగా వున్న కుమార్‌కి ఒకటి రెండు డైలాగులు కూడా వున్నాయి. అతనిలో హీరో అయ్యే లక్షణాలను పట్టుకున్నాడు దర్శకుడు. ఈ అనుభవాన్ని ఒక జ్ఞాపకంగా మర్చిపోదామనుకుంటుండగా కుమా ర్‌కి ఆ దర్శకుడి దగ్గర నుంచి కబురువచ్చింది. ఆయన నిర్మాత దర్శకుడిగా తీసే ఒక టీనేజీ లవ్ స్టోరీలో కుమారే హీరో. అతనికి ఒక ప్రక్క పరీ క్షలు దగ్గరకొస్తున్నాయి. ఆఖరికి పది రోజులు ఆలోచించి తండ్రి సలహా, అనుమతి తీసుకుని ఆ సినిమాలో నటించాడు. ఇక్కడ అతని పరీక్షలు మొదలయ్యే సమయానికి అక్కడ వూటీలో షూటింగ్‌లో వున్నాడు. ఆ సినిమా సూపర్ హిట్.. అప్పటి దాకా చదువు మానేసి సినిమాల్లోకి వచ్చానన్న బాధ ఏమైనా వుంటే ఈ విజయంతో దాన్ని మరిచిపోయాడు. ఆ తర్వాత వరుసగా సిని మాలు.. ఆ తర్వాత ఏమైంది... నడుస్తున్న కుమార్ ఆగిపోయాడు. ఆఖరి నాలుగు సిని మాలు అంతంత మాత్రం ఆడాయి. తనలాంటి హీరోలు చాలామంది రంగప్రవేశం చేశారు. తన ఆఖరి సినిమా రిలీజై ఏడాదిన్నర అయింది. తన చదువులాగే.. సినిమా జీవితం కూడా హఠాత్తుగా ఆగిపోయింది. అయినా ఆ రంగుల ప్రపంచం




తనని ఆకర్షిస్తూనే వుంది. మరో రంగంపైకి మనసు పోవడమే లేదు. ఇష్టం లేకపోయిన అతని జీవి తాన్ని, మరో మలుపు తిరిగే సంఘటన ఆ రాత్రే జరిగింది.

ఇంటికి వచ్చేసరికి గేటు ముందు బైక్ పార్క్ చేసి వుంది. అంటే అన్నగారు వచ్చాడన్నమాట.

''ఎంతసేపయింది అన్నయ్యా వచ్చి''

''చాలాసేపయిందిరా యింక వెళదామనుకుం టూంటే నువ్వొచ్చావ్'' కుమార్‌ను చూసి తండ్రి లోపలికి వెళ్ళిపోయాడు. మాధవి మంచినీళ్ళు తెచ్చియిచ్చింది.

''స్టూడియోకి వెళ్ళినట్టున్నావ్ ఏమైనా అవకా శాలు''

''ఏమీ లేదన్నయ్యా''

''మరి ఏం చేద్దామనుకుంటున్నావ్.. పాలవాడి దగ్గర అప్పుచేశావుట''

''నీ దాకా వచ్చిందా? ఎవరు చెప్పారు?''

''ఎవరు చెబితేనేం.. అన్ని సినిమాలు యాక్ట్ చేశావ్. నీ దగ్గర డబ్బు లేదా?''

''ఎన్ని సినిమాలన్నయ్యా గట్టిగా పది సిని మాలు. వాటిలో రెండుమూడింటికి నాకు రెమ్యూనరేషన్ రాలేదు''

ఇంతలో లోపలి గదిలోంచి బయటికి వచ్చింది వదినగారు.

''నువ్వు వచ్చావా వదినా? బేబి ఏది?''

''దాన్ని మా బావమరిది ఇంట్లో దింపి వచ్చాము. బండిమీద ముగ్గురం యింత దూరం రావడం కష్టం. అదే కారయితే...''

''బేబిని కూడా తీసుకు రావలసింది. దాన్ని చూసి చాలా కాలమైంది''

''అలా అనుకునే వాడివి నువ్వే రాకూడదూ''

''అతనెక్కడ వస్తాడండి.. పెద్ద హీరో కదా!''

''అదేం లేదొదినా.. ఏదో వీలుకాక''

''కుమార్ నాతో రా'' భాస్కర్ ఏదో మాట్లా డాలన్నట్టు కుమార్‌ని డాబా మీదకి తీసుకువె ళ్ళాడు.

''నీకు పెళ్ళి సంబంధం తెచ్చాను కుమార్.. మా బావమరిది ఫ్రెండ్ కూతుర్ని నీకు యివ్వాలనుకుంటు న్నారు. చేసుకోకూడదూ.. నాన్నగారికి కూడా ఈ సంబంధం నచ్చింది''

కుమార్‌కి చెప్పలేనంత ఆశ్చర్యం కలి గింది. ''నాకా.. నాకు పెళ్ళేమిట న్నయ్యా.. ఏ దారీ లేనివాడిని''

''ఎప్పుడూ యిలాగే వుండిపో తావా? రేపు సినిమాల్లో నాలుగైదు అవ కాశాలు వస్తే''

''ఏవి రావాలిగా''

''ఆ అమ్మాయికి సినీహీరోగా నువ్వంటే యిష్టం''

కుమార్‌కి ఆనందం కలిగింది. ''కానీ నేని ప్పుడు హీరోని కాదన్నయ్యా ఆ అమ్మాయినే ఆశలు పెంచుకోవద్దను''

''వాళ్ళకి బాగా డబ్బుంది. ఆ డబ్బుతో నువ్వే రెండు సినిమాలు తీయొచ్చు''

''వద్దన్నయ్యా.. సరిగా ఆలోచించకుండా ఈ సినిమాల్లోకి వచ్చాను. మళ్ళీ అదే తప్పు చెయ్య లేను''

''అంతేనా.. నీ మాట నీదేనా''

కుమార్ మాట్లాడలేదు. భాస్కర్‌కి కోపం వచ్చింది. తల్లి భోజనం చేసి వెళ్ళమన్నా వినకుండా భార్యని తీసుకు వెళ్ళిపోయాడు.

ఆ తర్వాత నలుగురూ భోజనానికి కూర్చు న్నారు. ''యాదయ్య బాకీ ఎలా తీర్చాలనుకుంటు న్నావ్ కుమార్'' అన్నాడు తండ్రి సూటిగా.

''ఏమీ ఆలోచించలేదు. ఈరోజంతా స్టూడి యోల చుట్టూ తిరిగాను ఏమీ అవకాశాలు రాలేదు''

''మరి ఎలా తీరుస్తావ్.. ఆ బాకీతో నాకేం సంబంధం లేదు''

''అదేంటండీ అలా అంటారు. వాడికేం ఆధారం లేదు. మనం చూడకపోతే ఎలా?'' అంది మహాలక్ష్మి.

''ఏం మనని అడిగే చేశాడా అప్పు?''

కుమార్‌కి కోపం వచ్చింది. పొద్దుట్నించి తిరిగి తిరిగి నీరసంగా, ఆకలిగా విసుగ్గా వుంది. తండ్రి అదేం గమనించినట్టు లేదు.

''నేను మిమ్మల్ని తీర్చమనలేదే'' అన్నాడు.

''చూశావా.. వాడి పొగరు''

''కుమార్ నాన్నగారితో మాట్లాడే పద్ధతి అదేనా?''

''అవునమ్మా మీకు తెలియకుండా అప్పు చేసేను కాదనడం లేదు. నేనే తీరుస్తానంటున్నా నుగా''

''ఎలా?''

''ఆ విషయం ఆలోచించలేదు. కానీ తీర్చగల

నసే నమ్మకం వుంది''

''నమ్మకాలకేం చాలా వుంటాయి. నిన్ను డాక్టర్‌ని చెయ్యాలనుకుంది మీ అమ్మ. అయ్యావా?''

''నేను కాకపోతేనేం..మాధవి అవుతోందిగా''

''అవును అందుకే చాలా ఖర్చు అవుతోంది. పైగా నువ్వు చేసే అప్పులొకటి''

కుమార్‌కి కోపం వచ్చేసింది ''నాన్నగారు మరోసారి చెబుతున్నాను. ఆ బాకీ మీరు తీర్చనవసరం లేదు సరేనా''

''భాస్కర్ తెచ్చిన సంబంధం అన్ని విధాలా బాగుంది చేసుకో..నీక్కూడా ఒక ఆధారం దొరుకుతుంది''

''వద్దు...అప్పు చేసినందుకే యింత రాద్ధాంతం జరుగుతోంది. ఉద్యోగం సినిమాలు ఏమీ లేని నేను భార్యని ఎలా పోషించాలి''

''పెళ్ళి చేసుకుంటే వాళ్ళే పడతారు ఆ పాట్లేవో..నీ అప్పు తీరుస్తారు..ఏదైనా వ్యాపారం''

''కన్నవారు మీరే నన్ను నమ్మడం లేదు. నా బాకీ తీర్చనంటున్నారు. కొత్తవాళ్ళు వాళ్ళెందుకు నమ్ముతారు''

శ్రీనివాసరావుకి కోపం వచ్చింది. ''ఏ మాట చెప్పినా వినవేమిట్రా నాలుగు సినిమాల్లో నటించేసరికి నిజంగా హీరోననుకుంటున్నావా?''

కుమార్ మాట్లాడలేదు. భోజనం మధ్యలోనే మానేసి చెయ్యి కడిగేసుకున్నాడు. తల్లీ, చెల్లెలు చెప్పినా విన్పించుకోలేదు. అతనికి బాధగా వుంది. తండ్రి ఒప్పుకున్న తర్వాతే తను సినిమాల్లో చేరాడు. తను పెద్ద హీరో అయిపోతాడని లక్షల కొద్ది డబ్బు సంపాదిస్తాడని తండ్రి మురిసిపోయాడు. కానీ ఆయన అంచనాల ప్రకారం ఏదీ జరగలేదు. అందుకే ఈ విసుగు. పగలంతా అలిసిపోయిన అతనికి తొందరగానే నిద్ర పట్టింది. ఏదో చల్లని చెయ్యి..తన బాధలు, సమస్యలు ఆ స్పర్శలోనే తగ్గిపోతాయన్నట్టు.. ఎవరది..తనని ఆదరించేవారు కూడా వున్నారా? వెచ్చని కన్నీటి చుక్క చెయ్యి మీద పడి అతనికి మెలకువ వచ్చింది. బెడ్‌లైటు వెలుతురులో తన జుట్టులోకి చెయ్యి పోనిచ్చి నిమురుతూ...తల్లి.


''అమ్మా'' అతను లేచి కూర్చున్నాడు.

''ఇదేమిటమ్మా..నా గదిలో కూర్చున్నావ్''

''ఏం లేదు కుమార్..నువ్వు సరిగా భోజనం చెయ్యలేదు. యాపిల్స్ వున్నాయి తీసుకొచ్చాను తిను''

''వద్దమ్మా..నేను బాగానే తిన్నాను''

''నాన్నగారన్న మాటలకి బాధపడుతున్నావా కుమార్''




''బాధపడటం తప్పితే ఏం చెయ్యగలనమ్మా సంపాదనలేనివాడిని''

''అదిగో ఆ నిరాశావాదం నాకు నచ్చదు కుమార్..నేనెప్పుడూ మిమ్మల్ని అలా పెంచలేదు''

''నన్నేం చెయ్యమంటావమ్మా..ఏడాది పైనుండి సినిమాలో ఏ అవకాశాలు రావడం లేదు''

''అయితే నువ్వు అభివృద్ధి చెందే మార్గాలే లేవా?''

''నేను పది వేలు యిచ్చిన నిర్మాత వుాళ్ళొంచి పారిపోయాడుట''

''అలాటివాళ్ళని నిర్మాతలనకూడదు. మోసగాడనాలి. వాడలా చేస్తాడని నాకు ఉదయమే తెలుసు. రెండేళ్ళ కిందటే ఈ యిల్లు కొనడంలో నాన్నగారికి లక్ష రూపాయల దాకా యిచ్చావ్ మర్చిపోయావా''

''లేదమ్మా గుర్తుంది''

''మరి ఆయన ఆ పదివేలు అప్పు సంగతి అలా గుచ్చి గుచ్చి అడుగుతుంటే నువ్వేం మాట్లాడవేం''

''అంటే కన్నతండ్రికి ఇచ్చిన డబ్బు లెక్క చూడమంటావా అమ్మా''

''నాకు తెలుసు నువ్విలా అంటావని. అదీ నేను మిమ్మల్ని పెంచిన సంస్కారం'' ఆమె చేతికున్న బంగారు గాజులు తీసింది. వాటిని కుమార్ చేతిలో పెట్టింది.

''ఇవెందుకమ్మా?''

''తీసుకో కుమార్. యివి తాకట్టుపెట్టు లేదా అమ్మేసి ముందుగా బాకీ తీర్చు. మిగతా డబ్బుతో ఏదైనా వ్యాపారం చెయ్యి''

''వ్యాపారం గురించి నాకేం తెలుస్తుందమ్మా?''

''సినిమాల గురించి మాత్రం నీకు తెలుసా? అయినా నటన అంటే ఆసక్తి చూపించి డాన్సులు, ఫైట్లు నేర్చుకోలేదా? అలాగే యిదీ నేర్చుకో''

''నా మీద నమ్మకం వుందా అమ్మా..నీకు ఈ డబ్బుతో నేను యింకేదైనా చేస్తే..''

మహాలక్ష్మి నవ్వేసింది. ''అలాంటివాడివే అయితే మీ అన్నయ్య తెచ్చిన సంబంధం ఒప్పుకునేవాడివి. మీ నాన్నగారితో నీ లక్ష రూపాయల కోసం దెబ్బలాడేవాడివి. చూద్దాం..ఇన్నిసార్లు నీకిష్టమైనట్టు నువ్వు ప్రవర్తించావ్. ఈసారి నాకిష్టమైనట్టు చెయ్యి''

కుమార్ మాట్లాడలేదు.

మళ్ళీ మహాలక్ష్మి అంది. ''మొదట నువ్వు సినిమాల్లో చేరడమే నాకిష్టం లేదు కుమార్. నీలాంటి చదువుకునే పిల్లలు చదువు మానేసి సినిమాల్లో నటించి ఏం సాధిస్తున్నారో తెలియదు. అన్నీ టీనేజ్ లవ్ స్టోరీలు. ప్రజలు మాత్రం ఎన్నని చూస్తారు? ఆడపిల్లల పరిస్థితి అయితే యింకా బాధ జాలి కలిగించేట్టు వుంటుంది. మీరందరూ సాధించేదానికన్నా పోగొట్టుకునేది ఎక్కువ. ఎవరి దగ్గరో కట్నం పుచ్చుకుని వాళ్ళ దయాధర్మాలమీద ఆధారపడటం కంటే యిది నయం కదా''

''నాన్నగారు అడిగితే?''

''నా చేతులకు ఏ గాజులున్నాయో చూసేంత తీరుబడి ఆయనకెక్కడిది. అయినా ఆయనా నేనూ యిద్దరం వదిలేస్తే నువ్వు ఏమైపోవాలి. ఇప్పటికైనా నా మాట విను. సినిమాల సంగతి వదిలేసి జీవితంలో స్థిరపడే ప్రయత్నం చెయ్యి''

అతనికి ఆ రాత్రి యింక నిద్రపట్టలేదు. సినిమా అంటే ఏమిటి? ఒక ధీరోదాత్తుడైన వ్యక్తి చుట్టూ అల్లబడిన కథ. తన కాళ్ళ మీద తను ఎవరి మీదా ఆధారపడకుండా నిలబడిన వాడే అసలైన ధీరోదాత్తుడు. అతనికి రాము, వాసు యిద్దరూ గుర్తుకు వచ్చారు. పైన చెప్పిన లక్షణాలు వీళ్ళిద్దరిలో వున్నాయి. తను మాత్రం 'భ్రమ'ని పట్టుకుని తిరగడం దేనికి?

★ ★ ★

''ఏంటి సార్ యిది, పెద్ద హీరో అవుతారనుకుంటే మా టీకొట్టు ప్రక్కనే కూల్‌డ్రింక్ షాపు పెట్టారు'' అడిగాడు రాము.

ఆరోజే కుమార్ కూల్‌డ్రింక్స్ షాపు ప్రారంభోత్సవం.

''సినిమాల్లో నటనే కాదురా..జీవితంలో సమస్యలని జయించే ప్రతివాడు హీరోయే..అందుకే ఈ షాపు స్టూడియో ప్రక్కనే పెట్టాను. ఎవ్వడైనా సినిమాలపై పిచ్చి పిచ్చి ఆశలతో వచ్చాడో వాడికి మన యిద్దరం కాస్త పాఠాలు చెప్పాలి''

''ఏమో సార్..మీ మాటలు నాకొక్కటీ అర్థం కావు. మీ షాపు పేరులాగే... పేరుమాత్రం భలే బాగుంది సార్...'తమాషా'

''అవునురా..మర్చిపోయావా...అది నా మొదటి సినిమా పేరు''

☆